Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
20-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 10

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఢిల్లీలో తీవ్ర కాలుష్యంతో ఇబ్బందులు

అలాంటి పరిస్థితి రావద్దని ఈవీ పాలసీ తెచ్చాం

కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి

ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతంగా వాడేలా ఈ పాలసీ

రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2లో



## మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం

లక్ష్యాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

వరంగల్ వేదికగా మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరాలు

2లో

## మహారాష్ట్రలో నేడే పోలింగ్



288 స్థానాలకు పోటాపోటీ

అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ

2లో



## రాష్ట్రానికి పోలవరం జీవనాడి

### పోలవరం పూర్తయితే కరవుకు మంగళం

### అమరావతి, పోలవరం ప్రాజెక్టులు రెండు కళ్లు

ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు

పోలవరం ఆలస్యం అవుతుందనే పట్టిసీమ ద్వారా నీళ్లు

2027లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం

సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

పోలవరం.. రాష్ట్రానికి జీవనాడి.. వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే కరవుకు చెక్ పెట్టినట్లే అని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై లఘు చర్చలో భాగంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను రెండు కళ్లుగా భావించినట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నామన్నారు. పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని.. పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. నీటి సంరక్షణకు చర్యలు తీసుకుందామని.. సాగునీటి సంరక్షణపై సభ్యులంతా

2లో



## కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?

### లగచర్ల.. చైనా సరిహద్దుల్లోని కల్లోలిత ప్రాంతమా..?

### అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండ

సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..? లేక లగచర్ల.. చైనా సరిహద్దుల్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లగచర్లకు వెళ్తున్న మహిళా సంఘాల నేతలపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ప్రజా సంఘాలకు చెందిన మహిళా నేతలను పోలీసులు అడ్డుకున్నారు.

మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా?

వాళ్ళని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..?

వాస్తవాలను తొక్కిపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది..?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

కాంగ్రెస్ అసమర్థ పాలనతో నిత్యం ఆత్మహత్యలు

సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..?

- మిగతా 2,3 వ పేజీలో

## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

కిరాయి మూకలతో చెరేగితే చండాడుతాం

దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం

కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి

తెలంగాణను అప్పలతో ముంచారు

తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు

మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు

వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

## గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్

మండలం యూనిట్‌గా డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

శాసన మండలి ముందుకు పంచాయతీరాజ్ బిల్లు

ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



2లో

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశాలో పంచాయతీరాజ్ బిల్లును ప్రవేశపెట్టారు.. ఆశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.. గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అయితే, డంపింగ్ యార్డ్ సమస్య ప్రధానంగా మారిందన్నారు.. దీని కోసం మండలం యూనిట్‌గా డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు చేస్తున్నాం అని వివరించారు.. ఇక, 2019-24 మధ్య పంచాయతీ భవనాలకు రంగులు వేయడానికి రూ.104.81 కోట్లు ఖర్చు చేశారని దుయ్యబట్టారు పవన్ కల్యాణ్..అయితే, భవనాలకు రంగులపై కౌన్సిల్ లో



## నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

నింగిలోకి మోసుకుపోయిన ఫాల్కన్ 9 రాకెట్

విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో

2లో

## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు


హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా

నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి

లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన

ఏ క్షణాన మా భూములు పోతాయో అని భయం

మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్



2లో

## రాత్రివేళ కనిష్ట ఉష్ణోగ్రతలు..

తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

రెండురోజులుగా ఉష్ణోగ్రతలో మార్పులు

డిసెంబర్-జనవరి నాటికి తీవ్రమయ్యే అవకాశం

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలుగు రాష్ట్రాలను చలి వణికిస్తోంది. రెండురోజులుగా ఉష్ణోగ్రతలో మార్పులు చోటు చేసుకున్నాయి.

# అక్రమాలు కూల్చడమే కాదు...

### చెరువుల రక్షణకూ కఠిన చర్యలు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**సంగారెడ్డి,(క్రైమ్ మిర్రర్):** అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు

### మహిళా సంఘాల నేతలపై
# పోలీసుల దౌర్జన్యం

### దుస్తులు చించేసి లగచర్ల వెళ్లకుండా అడ్డగింత

మహిళా సంఘాల జేఏసీ నేతలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కోసం వికారాబాద్ జిల్లాలోని లగచర్లకు వెళ్తుండగా బొమ్రాస్ పేట మండలం తుంకిమెట్ల గ్రామం వద్ద మహిళా సంఘాల జేఏసీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. పెనుగులాటలో మహిళా నేతల దుస్తులను పోలీసులు చించివేశారు. మహిళా సంఘాల జేఏసీ నేతలు సంధ్య, పద్మజా షా, ఝాన్సీ, అనసూయ, సజయ, సిస్టర్ లిస్సి, గీత సహా పలువురిపై దాష్టీకానికి పాల్పడ్డారు. మీడియా లేకుండా వెళ్తామని జేఏసీ నేతలు కోరినా పోలీసులు అంగీకరించలేదు. దీంతో జిల్లా ఎస్పీ, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో మాట్లాడినప్పటికి అనుమతించలేదు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లగచర్లలో మహిళలు, గిరిజనులపై జరిగిన సంఘటనకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని జేఏసీ నేతలు ప్రశ్నించారు. పోలీసులు కూడా తమతో రావచ్చని చెప్పినప్పటికి మహిళా సంఘాల నేతలను అనుమంతిచకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా పోలీసులు మహిళలపై దౌర్జన్యాలు, లైంగిక వేధింపులకు పాల్పడకపోతే మమ్మల్ని ఎందుకు అనుమతించటం లేదంటూ నిలదీశారు. పోలీసులు తమను లైంగికంగా వేధించారని, అసభ్యంగా తిట్టారంటూ లగచర్లలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అండగా ఉండాలంటూ ఫోన్లు చేసి కోరుతున్నారని వారు తెలిపారు. పోలీసులు, ప్రభుత్వ తీరు చూస్తుంటే అనుమానాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్లలో మహిళలపై జరిగిన లైంగిక వేధింపులు, దౌర్జన్యాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలని పిలుపునిచ్చారు.

## మావోయిస్ట్ విక్రమ్ గౌడ్ ఎన్‌కౌంటర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** 20 ఏళ్లుగా కర్ణాటకకు కంటిలో నలుసుగా ఉన్న మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ కిల్లర్ విక్రమ్ గౌడ్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఉడిపిలో జరిగిన ఎదురుకాల్పుల్లో విక్రమ్ గౌడ్ మృతిచెందాడు.నక్సల్ నాయకుడు విక్రమ్ గౌడ హతమైనట్లు రాష్ట్ర హోంమంత్రి జి పరమేశ్వర ధృవీకరించారు. విక్రమ్ గౌడ్ మావో కార్యకలాపాల్లో చురుగ్గా ఉంటాడని.. రాష్ట్రాల మధ్య నిత్యం తిరుగుతున్నాడని తెలిపారు. 2018 నుంచి కర్ణాటకలో నక్సల్స్ కార్యకలాపాలు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.రెండు దశాబ్దాలుగా విక్రమ్ గౌడ్ పోలీసులకు తప్పించుకుని తిరుగుతున్నాడు. సోమవారం ఉడిపిలోని కబ్బినాలే అడవుల్లో యాంటీ నక్సల్ ఫోర్స్ ఆపరేషన్ నిర్వహించింది. వారికి ఎదురుపడ్డ విక్రమ్‌ను యాంటీ నక్సల్ ఫోర్స్ హతమార్చింది. ఉడిపి జిల్లాలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్ జరగడం ఇదే మొదటిసారి. ఐదుగురు మావోయిస్టులు కిరాణా సామాగ్రి తీసుకునేందుకు వచ్చినట్లు ఉడిపి పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఉడిపి పోలీసు సిబ్బంది హెబ్రీ తాలూకా సమీపంలోని ఒక ప్రదేశానికి వెళ్లారు. విక్రమ్ గౌడ్ నక్సల్స్ ఉద్యమంలో కీలక వ్యక్తి అని, దశాబ్దాలుగా పట్టుబడకుండా తప్పించుకున్నాడని హోంమంత్రి పరమేశ్వర తెలిపారు. “నక్సల్ గ్రూప్ చురుకుగా ఉండేది, మరియు విక్రమ్ చాలా కాలంగా వాంటెడ్ నక్సల్ నాయకుడు. ఆపరేషన్ సమయంలో అతను పోలీసు అధికారులపై కాల్పులు జరిపాడు, ప్రతీకార చర్యను ప్రేరేపించాడు, దాని ఫలితంగా అతని మరణానికి దారితీసింది,”అని పరమేశ్వర చెప్పారు.కబ్బినాలే అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని పేర్కొన్నారు.

## సిఎం పర్యటనలో దళిత సంఘాల నిరసన

### అదాలత్ వద్ద సంఘాలను అడ్డుకున్న పోలీసులు

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** వరంగల్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిరసన తెలిపేందుకు దళిత సంఘాల నాయకులు పెద్దఎత్తున సిద్ధమయ్యారు. వరంగల్ అదాలత్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు.

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం





(మొదటి పేజీ తరువాయి)

**వరంగల్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి



వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు

చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు
## హైకోర్టును ఆశ్రయించిన శ్రావణ్ కుమార్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంతకాలంగా ఈ కేసులో విచారణ కొనసాగుతూనే ఉంది. తాజాగా పలువురు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు ఇవ్వడంతో మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఈ కేసులో ఓ మీడియా ఛానెల్ ఎండీగా ఉన్న శ్రావణ్ కుమార్‌ను పోలీసులు నిందితుడిగా చేర్చిన సంగతి తెలిసిందే.ఇప్పటికే శ్రావణ్‌కు నాంపల్లి కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తాజాగా శ్రావణ్ కుమార్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

# చరిత్రను వక్రీకరిస్తూ చిత్రనిర్మాణాలు

### కంగనా రనౌత్ ఎమర్జెన్సీ చిత్రంపై భట్టి ఆక్షేపణ

### ఇందిరాగాంధీపై తప్పుడు ప్రచారాలు తగవని హెచ్చరిక

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించి లబ్ది పొందాలని చూస్తున్న వారు ఇందిరా గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమర్జెన్సీ సినిమా ద్వారా నటి కంగనా రౌత్ అదే చేశారని మండిపడ్డారు. సినిమాలో నటిస్తున్న కంగనా రనౌత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. 2025 జనవరిలో ఎమర్జెన్సీ సినిమా విడుదల కానుంది. దేశ చరిత్రపై అవగాహన లేని వారు కావాలని సినిమాలు చేస్తున్నారని కంగనా రనౌత్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి మల్లు భట్టి విక్రమార్క నివాళి అర్పించారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాదు. అందరు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు ఆమె తీసుకుందని ఉద్ఘాటించారు. దేశాన్ని గొప్ప



అగ్రగామిగా నిలబెట్టేందుకు చాలా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. అనేక వర్గాలను ఒకే తాటిపై నడిపిన ఘనత ఇందిరా గాంధీది అని కొనియాడారు. దేశ సుస్థిరత కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన ఘనత ఉక్కు మహిళ ఇందిరా గాంధీది అని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ ఈ దేశంలో పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చాలా సంస్కరణలు తీసుకు వచ్చిందని గుర్తుచేశారు. ఆమె స్ఫూర్తితో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకోని వస్తామని ఉద్ఘాటించారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనతో కులగణన చేస్తున్నామని తెలిపారు.

# లగచర్ల నిందితుడు సురేశ్ లొంగుబాబు

### కోర్టులో హాజరు పర్చిన పోలీసులు

**కొడంగల్,(క్రైమ్ మిర్రర్):** లగచర్లలో అధికారులపై దాడి కేసులో కీలక నిందితుడు బోగమోని సురేశ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో సురేశ్‌ను కొడంగల్ కోర్టులో పోలీసులు హాజరు పర్చారు. కలెక్టర్‌పై దాడి కేసులో సురేశ్‌ను ఏ2గా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు మంగళవారం ఉదయం పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యాడు. కలెక్టర్ బృందాన్ని ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. అక్కడికి వెళ్లిన వెంటనే ఆందోళనకారులు నినాదాలు చేస్తూ ముందుకు దూసుకు రావడంతో గందరగోళం నెలకొంది. ఆ సమయంలో సురేశ్ సైతం నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించడంతో ఆయనే పక్కా పథకంతో అధికారుల్ని అక్కడికి రప్పించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పటికే వారిని రెచ్చగొట్టి దాడికి సిద్ధం చేసి ఉంటాడని.. కలెక్టర్ వాహనం దిగిన క్షణాల వ్యవధిలోనే ఆందోళనకారులు ఆయనపైకి దూసుకురావడంతోపాటు వెంకట్‌రెడ్డిని వెంటాడి కొట్టేందుకు అదే కారణమై ఉంటుందని నమ్ముతున్నారు.

## ఎడిటోరియల్

# డిఎస్సీ నిరుద్యోగులకు మరింత ఎదురుచూపు

**ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు మరింత ఎదురుచూపు తప్పేలా లేదు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో తో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నోటిఫికేషన్ నుంచే వర్గీకరణ తీర్పు అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది.**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ÷ల్‌పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్‌ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభిం చాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే పక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. వీలైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని మంత్రి లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వడం అన్నది హక్కు అన్నారు. దీనిని ఇప్పుడు ఏవేవో కారణాలు చూపి ఆపడం సరికాదన్నారు. గత జగన్ ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్‌ను అంగీకరించ బోమని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్‌సి కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఖాళీలను గుర్తించి అన్నీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న ఏకపక్ష ధోరణిని విడనాడాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోలీసులు, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 60 నుండి 62 సంవత్సరాల కాల పరిమితి పెంపును ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, గ్రంథాలయ శాఖ ఉద్యోగులు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని కోరారు.

# జనాభా పెరుగుదలతో వనరుల కొరత !

**జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి.**

దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది



చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## లోక కళ్యాణం కోసం రుషుల కృషి !

పూర్వకాలంలో మహర్షులు నిరంతరం హోమాలను నిర్వహించు కునేవారు. హోమాలు,జపతపాలువారిజీవనంలో నిత్యకృత్యాలు. ఇవన్నీ కూడా లోక కళ్యాణం కోసమే. మహర్షులు ఈ హోమాలను తమ కోరికలను తీర్చుకోవడం కోసం కాకుండా, ప్రజల క్షేమం గురించి ఉద్దేశించి చేసినవే! అంటే లోక కళ్యాణం కోసం అన్నమాట!హోమాలు చాలావరకు మనలో వున్న లోపాలను సవరించడానికి, దోషాలనుండి తప్పించుకోవడానికి చేస్తారు. ఏ ఒక్క గ్రహానికి సంబంధించిన శక్తి భూమిమీద తక్కువగా వున్నా.. అసమతుల్యతలు ఏర్పడుతాయి. అందుకే ఆయా గ్రహానికి సంబంధించిన మూలికలు, ధన్యాలు, ఇతర వస్తువులతో హోమాలు చేస్తారు. హోమాలు చేయడానికి ముఖ్య ఉద్దేశం గ్రహాలను సవరించడానికే. ఈ హోమానికి సంబంధించి జ్యోతిషవేత్తలు మానవాళికి కొన్ని సూచనలు అందిస్తున్నారు. అవేమిటంటే.. ఎవరైనా ఒక వ్యక్తిపై నవగ్రహాలలో ఏదో ఒక గ్రహ ప్రభావం తక్కువగా వుంటే.. దానికి సంబంధించిన విషయాలలోను, రంగాలలోను, కార్యకలాపాలలోను వ్యతిరేక ఫలితాలు వస్తాయి. అటువంటి సమయాలలో వారి ఇళ్లలో ఈ హోమాలను నిర్వహించుకునే చక్కటి ఫలితాలు అందుతాయి. ఈ హోమాలలో ఒక్కొక్క గ్రహానికి సంబంధించి రకరకాల మూలికలను ఉపయోగిస్తారు. శనిగ్రహం కోసం శమీ వృక్ష సమిధును, రాహువు కోసం గరిక, సూర్యానుగ్రమం కోసం అర్క సమిధి, కేతు గ్రహ ఉపశాంతి దర్భను ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం మనం గ్రహిస్తే.. అర్క సమిధి, కుష్టు వ్యాధిని నయం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అలాగే చందగ్రహ శాంతి కోసం ఉపయోగించే మోదుగ కూడా వైద్యపరంగా జీర్ణవ్యవస్థను అద్భుతంగా పునరుజ్జీవింప చేసే శక్తి కలిగి వుంటుంది. గురుగ్రహోపశాంతికి రావి చెట్టును ఉపయోగిస్తారు. ఇది వివిధ కఫ దోషాలను రూపుమాపడంతో విశిష్టమైందని ఆయుర్వేదంలో పేర్కొనబడి వుంది. ఈ విధంగా హోమం చేయడం వల్ల ప్రత్యక్షంగా మన ఆరోగ్యానికి, పరోక్షంగా నవగ్రహాలపై ప్రభావం చూపుతుంది.

# గల్ఫ్ దేశాల్లో కఠినంగా చట్టాలు

100 మంది విదేశియులకు మరణ శిక్ష విధింపు

గల్ఫ్ దేశాల్లో చట్టాలు చాలా కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా హత్య, డ్రగ్స్ సరఫరా, అత్యాచారం లాంటి నేరాలకు మరణ శిక్ష విధించబడుతుంది. దొంగతనం చేస్తే.. చేతి వేళ్లు, చేతులు, నరికివేయబడతాయి. ఈ శిక్షలు ముఖ్యంగా సౌదీ అరేబియా, ఖతర్ లాంటి దేశాల్లో తీవ్రంగా అమలు పరుస్తున్నారు. అక్కడి ప్రభుత్వాలు తమ దేశంలో నేరం జరగడాన్ని సహించవు. అయితే కొన్ని నేరాలకు మరణ శిక్ష విధించడంపై మానవ హక్కుల సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా సౌదీ అరేబియాలో ఈ సంవత్సరం మరణ శిక్ష ద్వారా వధించబడిన విదేశీయుల సంఖ్య 100 దాటేసింది. ఈ గణాంకాలు చాలా భయంకరగా ఉన్నాయని బెర్లిన్ లోని యూరోపియన్ %-% సౌదీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం నవంబర్ 16 2024న సౌదీ అరేబియా దేశంలోని దక్షిణ నజ్రాన్ ప్రాంతంలో ఒక యెమెన్ దేశస్తుడిని శిరచ్ఛేదన ద్వారా మరణ శిక్ష అమలు పరిచారు. ఆ వ్యక్తి తమ దేశంలో అక్రమంగా డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డాడని.. అతడు దోషిగా తేలినందుకు మరణ శిక్ష విధించామని సౌదీ ప్రభుత్వం ప్రకటించింది. నజ్రాన్ మరణించిన యెమెనీ వ్యక్తితో కలిపి 2024లో మరణ శిక్ష ద్వారా చనిపోయిన విదేశియుల సంఖ్య 101 కి చేరిందని స్థానిక మీడియా రిపోర్ట్. 2023, 2022 సంవత్సరాలలో మరణ శిక్ష ద్వారా వధింపబడిన నేరస్తుల కంటే 2024 లో వధింపబడిన విదేశీ నేరస్తుల సంఖ్య మూడింతలకు చేరింది. గత రెండు సంవత్సరాలలో 34 మంది విదేశీ నేరస్తులు వధించబడ్డారు అని ఫ్రెంచ్ మీడియా ఎఎఫ్‌పి తెలిపింది. విదేశీ నేరస్తులను ఇంత పెద్ద సంఖ్యలో శిరచ్ఛేదన లాంటి క్రూర శిక్షలు వేయడం చాలా సీరియస్ అంశం అని %జుూూ౧=% మానవ హక్కుల డైరెక్టర్ తాహ అల్ హజ్జీ అభిప్రాయపడ్డారు.అమ్నెస్టి ఇంటర్నేషనల్ రిపోర్ట్ ప్రకారం.. 2023లో విదేశీయులకు మరణ శిక్ష విధించిన దేశాల జాబితాలో చైనా, ఇరాన్ తరువాత మూడో స్థానంలో సౌదీ అరేబియా ఉండగా.. ఈ సంవత్సరం ఈ జాబితా సౌదీ అరేబియా ప్రథమ స్థానానికి చేరింది. ఇప్పటివరకు ఈ సంవత్సరంలో వధింపబడిన స్థానికులు, విదేశి నేరస్తుల సంఖ్య 274కు చేరింది. 2024 సంవత్సరం ముగిసేలోగా ఈ సంఖ్య 300 దాటుతుందని మిడిల్ ఈస్ట్ దేశాల్లో మరణ శిక్షలకు వ్యతరేకంగా పోరాడుతున్న జీద్ బస్‌యూనీ అనే మహిళా లాయర్ అభిప్రాయపడ్డారు. మరణ శిక్ష విధించబడిన విదేశీయుల కుటుంబ సభ్యులు అనుక్షణం భయం గుప్పిట్లో బతుకుతున్నారని ఆమె అన్నారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. మానవ హక్కులు పాటించడం లేదని సౌదీ అరేబియా ప్రభుత్వం చాలా కాలంగా విమర్శలు ఎదుర్కొంటూనే ఉంది. దీనివల్ల సౌదీలో విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులుఅయితే ఈ సంవత్సరం మరణ శిక్ష ద్వారా చనిపోయిన విదేశీయుల జాబితాలో ఎక్కువ శాతం పాకిస్తానీలున్నారు. ఈ జాబితాలో అత్యధికంగా 21 మంది పాకిస్తానీలు, 20 మంది యెమెనీలు, 14 మంది సిరియా పౌరులు, 9 మంది ఈజిప్ట్ దేశస్తులు, 8 మంది జోర్డాన్, 7 మంది ఇథియోపియా దేశానికి చెందినవారున్నారు. ఆ తరువాత సుడాన్, ఇండియా, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, ఎరిత్రియా, ఫిలిప్పీన్స్ పౌరుల సంఖ్య చూస్తే.. ప్రతి దేశం నుంచి ముగ్గురు చనిపోయారు. వీరిలో వధించబడిన 101 మందిలో 69 మంది డ్రగ్స్ అక్రమ రవాణా చేసిన నేరస్తులు. విదేశి నేరస్తుల కేసుల్లో న్యాయ విచారణ పారదర్శకంగా జరగడం లేదని మానవ హక్కుల కార్యకర్తలు ఆరోపణలు చేస్తున్నారు. వారికి తమ కేసు గురించిన కీలక సమాచారం కూడా చెప్పకుండా ఏకపక్షంగా మరణ శిక్ష విధించడం జరుగుతోందని చెబుతున్నారు. 2022 సంవత్సరంలో సౌదీ యువరాజు ఈ అంశంపై ఒక మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మరణ శిక్ష చాలా వరకు తగ్గించేశామని.. కేవలం హత్య, లేదా ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమైన నేరస్తులను మాత్రమే మరణ శిక్ష విధించడం జరుగుతోందని చెప్పారు. కానీ గణాంకాలు చూస్తే.. డ్రగ్స్ సరఫరా చేసినవారే ఎక్కువ శాతం ఉన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 20-11-2024


# ఏం ఎలగబెట్టారని విజయోత్సవ సభ ?: బీజేవైఎం



**చండూరు, క్రైమ్ మిర్రర్:** రాష్ట్రంలో ఏడాది పాలనలో ఎం ఉద్దరించారని సంబురాలు జరుపుతున్నారని భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మంగళ వారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం జరపాల్సింది సంబురాల సభలు కాదని విధ్వంస సభలని హెద్దేవా చేశారు.వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభ సందర్బంగా కాళోజి మందిరాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .కాళోజి సత్యవాది అయితే రేవంత్ రెడ్డి అసత్యవాదని అలాంటి మందిరాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభిస్తే కాళోజి ఆత్మ ఘోషిస్తుందన్నారు. గతంలో వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకుండా నేడు వరంగల్ లో సభ పెట్టే హక్కు ఎక్కడిదని? ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో తమ పాలన చూసి కాంగ్రెస్ ఓటు వెయ్యాలని మహారాష్ట్ర ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు?తెలంగాణలో చేసిన మోసాలు మహారాష్ట్రలో కూడా చేయాలనీ ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లు వేయాలా? అని ప్రశ్నించారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల మరియు చుట్టూ పక్కన తండల్లో ఈ నెల 11న అర్ధరాత్రి కరెంట్ తీసివేసి పోలీసులు, కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు కలిసి చేసిన అరాచకం పై తీవ్రస్థాయిలో మండి పడ్డారు.ఫార్మా కంపెనీలు తమ ప్రాంతంలో నెలకొల్పవద్దని 9 నెలల నుండి ఉద్యమాలు చేస్తుంటే తమ భూములను కాపాడుకోవడం కోసం ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లినా కలిసే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు.పోలీసులు అర్ధరాత్రి మహిళల ఛాతిలపై కాళ్ళు పెట్టి,కుతికలు పిసుకుతూ,ఎదలపై అసభ్యంగా తాకుతూ,తొడలపై లాఠీలతో కొడుతూ ఎందుకింతా దారుణలకు ఒడిగట్టారో అని చెప్పాలన్నారు.లగచర్లలో రైతుల కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్తున్న పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారిని, శ్రీమతి డి. కె అరుణ గారిని,శాసనసభ పక్ష నాయకులు శ్రీ మహేశ్వర్ రెడ్డి గార్లను రక్షణ ఇచ్చి తీసుకుపోవాల్సిన పోలీసులు బాస్ ల ఆదేశాలతో పోకుండా అడ్డుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాలం పూర్తి అయినా 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు.




## చౌటుప్పల్లో జరిగే సిపియం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

**చౌటుప్పల్, నవంబర్ 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్లో జరిగే సిపియం జిల్లా మహాసభలను డిసెంబర్ 15,16,17 తేదీలలో జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు సిపిఎం చౌటుప్పల్ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నుండి ప్రధాన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని బస్వాపురం రిజర్వాయర్, పిలాయి పెల్లి కాలువ, ధర్మారెడ్డి పల్లి కాల్వ , విస్తరణ, మూసి ప్రక్షాళన, పరిశ్రమల కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం జిల్లా మహాసభలలో ఉద్యమ కార్యచరణ రూపం ఉందని అన్నారు. చౌటుప్పల్ లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలకు ప్రత్యేకత సంచరించుకుందని అన్నారు ప్రజా పోరాటాలను ఉదృతం చేసేందుకు జిల్లా మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు సిపిఎం జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతారని అన్నారు డిసెంబర్ 15న వేలాది మంది ప్రజలతో జన జాతర బహిరంగ సభ కార్యక్రమం ఉందని పిలుపునిచ్చారుఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బురగు కృష్ణారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు రాగిరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, సబిత, పార్టీ మండల కమిటీ సభ్యులు ఆదిమూలనందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, బోధసు వెంకటేశం, శ్రీను దేవేందర్ రెడ్డి, నందగిరి వసంత, చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గౌరవ మందా క్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు రీలె నిరాహారదీక్షలు ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు ఎపూరి వెంకటేశ్వరరావు మాదిగ ప్రారంభించరు . ముఖ్య ఉద్దేశం వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు నుండి 6000 రూపాయలు పెంచాలని , వితంతువులకు , వృద్ధులు , వంటరి మహిళలకు , గీత కార్మికులకు 4000 పెంచాలని డిమాండ్ చేయటం జరిగుతుంది . ఈ రీలె నిరాహారదీక్షల కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పాలకితి సీతారాములు , ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బొజ్జ జీవరత్నం , అధికార ప్రతినిధి తోటపల్లి నాగరాజు , జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుప ఉపేంద్ర , ప్రధాన కార్యదర్శి గుడి బండ్ల సురేష్ , ఖమ్మం టౌన్ మహిళా ఇరుకు భూ లక్ష్మీ , కొణిజర్ల మండల అధ్యక్షుడు బానోత్ సైదులు , బోనకల్ మండల నుండి సాదినేని భద్రయ్య , ఖమ్మం రూరల్ మండల నుండి దగ్గుపాటి ఉపెంద్ర , విద్యార్థి విభాగం అధ్యక్షుడు చేరుకుపల్లి శ్రీను , కాశీ మళ్ళీ వీరాస్వామి , ముదిగొండ మండల నాయకులు వెల్పుల వెంకయ్య , తిరుమలాయపాలెం మండల నాయకులు సైదా , భీ మల్సారు , నెలకోండపల్లి మండల నాయకులు లక్ష్మణ్ , బజార్ మంగమ్మ , కూసుమంచి మండల నాయకులు వీరభద్రం , ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు .




## శంకర్ పల్లి మాజీ ఎంపిటిసి బొమ్మన్న గారి కృష్ణ మొదటి వర్ధంతి నిర్వహించిన కుటుంబ సభ్యులు...

### ఈ కార్యక్రమంలో పాల్గొన్న పుర ప్రముఖులు

శంకర్ పల్లి మాజీ ఎంపీటీసీ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కురుమ సంఘం మాజీ సెక్రెటరీ, శంకర్ పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపక అధ్యక్షులు, శంకర్పల్లి మండల బిసి ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ టి పి సి భూ బాధితుల సంఘం అధ్యక్షులు, పటాన్చెరు వెంకటకృష్ణ కాంటా వెజిటబుల్ మార్కెట్ అధినేత, బొమ్మన గారి కృష్ణ ప్రథమ వర్ధంతిని కుటుంబ సభ్యులు శంకర్ పల్లి లో గల మనీ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రమశిక్షణ ఊపిరిగా, కష్టమే ఇష్టంగా నిరాడంబతరమే ఆలంబనగా చెరగని నవ్వుతూ ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎల్లప్పుడూ సమాజ హితం కోసం పరితపిస్తూ అందరి హృదయలలో మంచి పేరు సంపాదించుకున్న కీర్తిశేషులు బొమ్మను గారి కృష్ణ మా నుండి మీరు భౌతికంగా దూరమైన నేటితో ఒక సంవత్సరం గడిచిన మీ మధుర స్మృతులు మా మదిలో ఎల్లప్పుడూ మెదులుతూనే ఉంటాయని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబం యొక్క పెద్దదిక్కు అయినటువంటి బొమ్మనగారి కృష్ణ భౌతికంగా మాకు లేకున్నా కానీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచినందుకు మేము ఎంతో సంతోషిస్తున్నామని అదేవిధంగా ప్రతి ఒక్క పేద ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా నేనున్నాను అని ముందుండే వ్యక్తి బొమ్మనగారి కృష్ణ అని వాళ్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ భానూరి వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉదయ మోహన్ రెడ్డి, అన్ని పార్టీల నేతలు, కీర్తిశేషులుబొమ్మన్న గారి కృష్ణకుటుంబ సభ్యులైనటువంటి జైపాల్ యాదవ్, వీరేశం యాదవ్, పాండు యాదవ్, విట్టల్ యాదవ్, ప్రభు యాదవ్, బొమ్మన్నగారి కృష్ణ కుమారులు అయినటువంటి అజయ్ యాదవ్, తదితర బొమ్మన్న గారి కృష్ణ కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మున్సిపల్ లో ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించిన మాజీ సర్పంచ్ : బిస్వోల్ల శ్రీధర్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ అయినటువంటి ఇందిరా గాంధీ జయంతిని శంకర్పల్లి మాజీ సర్పంచ్ బి సోలార్ శ్రీధర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశానికి ఒక మహిళగా ఎంతో సేవలందించినటువంటి ఇందిరాగాంధీ జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ శంకరపల్లి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బీడీఎల్, ఆయుధ కర్మ గారాలను స్థాపించినటువంటి ఇందిరా గాంధీని ఆయన ఎంతో గొప్ప వ్యక్తిగా కొనియాడారు, ఎందుకనగా ఈ ప్రాంత ప్రజలకు ఈరోజు ఉన్నటువంటి ఈ ఆయుధ కర్మాగారాలలో లక్షలలో జీతాలు వస్తున్నందున మాజీ ప్రధాని అయినటువంటి ఇందిరాగాంధీని స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఆమెను స్మరించుకున్నారు.

## వేరుశనగ పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** వేరుశనగలు లద్దె పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మురళి బాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో లద్దె పురుగుల గుడ్ల సముదాయాలు కనిపించినపుడు నివారణ చర్యలు చేపట్టాలి.లింగాకర్షణ బుట్టలు ఉపయోగించాలి. క్లోరిఫైరిఫాస్ 2 ఎంమ్. ల్ లేదా మోనోక్రోటోఫాస్ 1.6 ఎంమ్.ల్ ఒక లీటర్ నీటికి పిచికారీ చేయాలని రైతులను కోరారు. ఇలాంటి కార్యక్రమంలో రైతులు పన్నాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్పై దాడి కేసులో సురేష్ లొంగుబాటు...

### 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు...

### పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించే అవకాశం...



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** లగచర్లలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర రెవెన్యూ అధికారులపై దాడి కేసు రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఏకంగా కలెక్టర్?పైనే దాడి జరిగిన ఈ కేసులో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు తరలించిన విషయం తెలిసేందే.తాజాగా ఈ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.లగచర్ల దాడి కేసులో ఏ2 నిందితుడు,భోగమోని సురేష్ పోలీసులు ముందు లొంగిపోయాడు.దీంతో సురేష్?ను పోలీసులు కొడంగల్ కోర్టులో హాజరుపర్చారు.కోర్టు 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో సంగారెడ్డి జైలుకు తరలించారు.లగచర్ల దాడి ఘటనలో కీలకంగా ఉన్న సురేష్ ను పోలీసులు కస్టడీ కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఈ లగచర్ల ఘటనలో నెక్ట్స్ ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోనున్నాయనే దానిపై ఆసక్తి నెలకొంది. పోలీసులు ఆరోపించినట్లుగా సురేష్ ఎవరి పేర్లు బయటపెడతాడు అన్న ఉత్కంఠ నెలకొంది.ప్రశ్నించే గొంతుని ఎవరు ఆపలేరు%ా%రైతుల కోసం మళ్ళీ తిరిగి వస్తా.. పోరాటం కొనసాగిస్తానన్నారు సురేష్ వ్యాఖ్యలు చేశారు.

## పిట్లం తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు.ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిని తాహసిల్దార్ వేణుగోపాల్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఇప్పటివరకు ఇంటింటి సర్వే 71 శాతం పూర్తి అయినట్లు తెలిపారు.డాటా ఎంట్రీకి సైతం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం తహసిల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో కమలాకర్,ఏఎస్ఓ,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ఐ ఏ ఎల్ రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




రాష్ట్ర నాయకులు ఎలమోలు ఉదయ భాస్కరరావు.

మహాసభ పోస్టర్లను ఆవిష్కరించిన ఐఏఎల్ నాయకులు.

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19:** ఈనెల ఈనెల 30 ,డిసెంబర్ ఒకటో తేదీన వరంగల్ నక్కలగుట్ట లో జరిగే రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐఏఎల్ రాష్ట్ర నాయకులు ఏలమోలు ఉదయ భాస్కరరావు న్యాయవాదులకు పిలుపునిచ్చారు . మంగళవారం భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై, నూతన చట్టాలపై సదస్సు నిర్వహించబడుతుందని ఈ యొక్క సదస్సులో జిల్లా నుండి అత్యధిక న్యాయవాదులు పాల్గొని సదస్సు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు . అనంతరం రెండో మహాసభల పోస్టలను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భాగం మాధవరావు ,జిల్లా నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు ,ఉప్పు శెట్టి సునీల సత్యనారాయణ, పేరాల నాగరాజు ,పేరాల వెంకటేశ్వర్లు, మహేశ్వరరావు , సంధ్య, రమ ,తదితరులు పాల్గొన్నారు.

# 71వ అఖిలభారత వారోత్సవాల్లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం





**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లా భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో మంగళ వారం 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన జరిపిన ఆత్మీయ సమ్మేళనా నికి ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై నారు, ఇంకా జిల్లా సహకార అధికారి బి సంజీవరెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈర్ల శంకర్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం గౌరవ అధ్యక్షులు సందన వేణి మహేంద్ర నాథ్ యాదవ్ , వన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి హాజరై నారు, ఏడు రంగుల జెండా ఎగరవేసి సహకార గీతం లో పాల్గొని అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో దుప్పట్లు చీరలు అవార్డ్స సర్టిఫికెట్లు సహకార సంఘాల బలోపేతం చేసిన సొసైటీ అధ్యక్షులకు అవార్డ్స ప్రశంస పత్రాలు మరియు బతుకమ్మ మహిళలకు చీరల పంపిణీ చే సారు,మరియు వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు బత్తుల శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర సలహాదారు బేరి రామచందర్ యాదవ్ అక్కల మధుకర్ యాదవ్ భీమారం మండల నాయకులు కట్కూరి ప్రకాశ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల లక్ష్మణ్ పున్నం సంఘం నాయకులు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మండే మల్లేష్ యాదవ్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్ గాదన వేణి మహేష్ యాదవ్ పల్లంలో సదానందం యాదవ్ గట్టు మహేష్ యాదవ్ సత్తన్న యాదవ్ కాటవీన మహేష్ యాదవ్ కనగంటి సంపత్ యాదవ్ చిర్రం పోచన్న కొమ్ము రాజశేఖర యాదవ్ మహేందర్ యాదవ్ అన్న మల్లేష్ ముదిగిరి కొమురయ్య గట్టన్న యాదవ్ పాల్గొన్నారు.



# పిట్లం తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు.ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిని తాహసిల్దార్ వేణుగోపాల్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఇప్పటివరకు ఇంటింటి సర్వే 71 శాతం పూర్తి అయినట్లు తెలిపారు.డాటా ఎంట్రీకి సైతం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం తహసిల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో కమలాకర్,ఏఎస్ఓ,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

## మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కొత్తూరు :** దేశానికి ఇందిరా గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని, మొట్ట మొదటి మహిళా ప్రధానిగా ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు చాలా గొప్పవని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళ వారం ఇందిరా గాంధీ 107 జయంతి సందర్భంగా కొత్తూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జాండ్ల గూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఘరీబీ హటావో వంటి పధకాలను ప్రవేశ పెట్టి పేదలకు అండగా నిలిచారన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా దీటుగా స్పందిస్తూ ప్రపంచ దేశాల సరసన భారతావనిని నిలిపేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కరొళ్ల సురేందర్, నాయకులు జనార్ధన్ చారి, కొత్తూరు మాజీ సర్పంచ్ జనిగే జగన్, యువనాయకులు నవీన్ చారి గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** నేడు మండల పరిధిలోని ఉన్న మూడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రణయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ కి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగించటం జరుగు తుందని మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 5.00 వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగ దారులు అందరూ సహకరించగలరని కోరారు.


# పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించాలి: ధర్మ సమాజ్ పార్టీ

**చండూరు,క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బిసి,ఎస్సి,ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నేరళ్ళ లింగయన్ కోరారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో చండూరు మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందశారు. ఈ సందర్భంగా లింగయన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలొ ఉన్న ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని, ప్రజలందరి నాణ్యమైన ఉచిత వైద్యం అంధించాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలి ప్రతీ గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్ ను ఉంచుతున్నామని అన్నారు. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లునీ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ 5 పథకాలకు పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కానీరాం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ శ్రీశైలం, మండల నాయకులు సుమన్, శంకర్, రాజకుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టిఐ సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా గంగా రజినీ ప్రియ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,హైదరాబాద్:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మంగళవారం గంగా రజినీ ప్రియ రెడ్డి కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్, కట్ట యాదగిరి ముదిరాజ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలలో 57వ గ్రంథాలయ వార్షికోత్సవ ముగ్గుల పోటీలు

## గ్రంథలయ పాలకురాలు జీ మణి

## ముగ్గులతో వాకిళ్లకు అందం, చదువుతో జీవితాలు మధురం




**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రంధాలయ 57వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని కొత్తగూ డెం పాఠశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీ లు నిర్వహించామని గ్రంథలయ పాలకురాలు జి. మణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందమైన ముగ్గుల హరివిల్లులతో వాకిళ్లు అందంగా మారతాయని, చక్కగా చదు వుకొని ఉన్నత శిఖరాలకు చేరితే జీవితాలు అందంగా తయా రవుతాయన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలలో భాగం గా మంగ ళవారం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థి నిలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలు మాట్లాడు తూ దుమ్ము కొట్టుకుపోయిన వాకిళ్లు సైతం రంగు రంగుల ముగ్గులతో ముస్తాబు చేస్తే చూడము చ్చటగా ఉంటాయని, ఏ స్థితిలోని వారైనా కష్ట పడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పిల్లల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ప్రతిభకు పదును పెట్టి వెన్నుతట్టి ప్రోత్సహిస్తే కొత్త కొత్త ఆలోచనలు ఆవిష్కృతమవుతాయన్నారు. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని పైకి రావాలని, దేనినైనా శోధించి సాధిస్తే ఆ సంతృప్తి వేరుగా ఉంటుందని అన్నారు. అబ్దుల్ కలాం అన్నట్లు గొప్ప,గొప్ప కలలుకని వాటిని సాకారం చేసుకున్న నాడు జాతి గర్వించే బిడ్డలుగా తీర్చిదిద్దబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జీ మణి మృదుల వివిధ గ్రంథపాలకులు మధు బాబు నాగన్న వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యా ర్థులు ప్రసన్న, సరోజినీ,రవి మరియు ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో సీసి కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

## నేరాలను నియంత్రణ మరియు చేదించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం..






**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మంగళవారం సందర్శించారు. నూతనముగా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన 43 సీసి కెమెరాలను అనుసంధానముగా చేస్తూ కంట్రోల్ సెంటర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో మరియు నేరాలు ఛేదించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని అన్నారు. జిల్లాలో ఇప్పటికే సీసీ కెమెరాలు సహాయంతో చాలా నేరాలను ఛేదిం చడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అనంతరం పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి అక్కడ నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సమస్యాత్మక వ్యక్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తు లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో పని చేసే అధికారులు మరియు సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీఐ వినయ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు సుమన్, రాఘవయ్య, జీవన్ రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రూ.6000 వద్ద లభించే బెస్ట్ స్మార్ట్‌ఫోన్‌లు

ప్రస్తుతం మార్కెట్లో లక్ష రూపాయల కంటే ఎక్కువ ఖరీదైన స్మార్ట్‌ఫోన్‌ల దగ్గర నుంచి రూ. 6వేలు ధర వద్ద లభించే ఫోన్‌ల వరకు ఉన్నాయి. ఈ కథనంలో ఆరువేల రూపాయల ధర వద్ద లభించే స్మార్ట్‌ఫోన్‌ల గురించి వివరంగా తెలుసుకుందాం.మార్కెట్లో అందుబాటులో ఉన్న 'ఇన్ఫినిక్స్ స్మార్ట్ 8' ధర కేవలం రూ.6,699 మాత్రమే. బ్యాంక్ కార్డులను ఉపయోగించి కొనుగోలు చేస్తే. ఇది రూ. 6వేలకు లభిస్తుంది. ఇందులో 3 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 6.6 ఇంచెస్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లే, రెండు కెమెరాలు మొదలైనవి ఉంటాయి. ఇది ఆక్టా కోర్ యూనిసోక్ T 606 ప్రాసెసర్ పొందుతుంది. రూ.6000 కంటే తక్కువ ధర వద్ద లభించే స్మార్ట్‌ఫోన్‌ల జాబితాలో ఐటెల్ ఆరా 05ఐ ఒకటి. ఇది 2 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ పొందుతుంది. యూనిసోక్ SC9863A1 ప్రాసెసర్ కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ 4000 ఎంఏహెచ్ బ్యాటరీ పొందుతుంది. దీని ధర రూ. 5749 మాత్రమే. మల్టిపుల్ కెమెరా ఆప్షన్స్ ఇందులో చూడవచ్చు. రూ.5669 వద్ద లభించే రెడ్‌మీ ఏ2 కూడా ఆరు వేల రూపాయల కంటే తక్కువ ధర వద్ద లభిస్తున్న స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటి. ఆక్టా కోర్ ప్రాసెసర్ కలిగిన ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీ పొందుతుంది. ఇది 2 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ పొందుతుంది. 8 మెగాపిక్సెల్ డ్యూయెల్ కెమెరా సెటప్ ఈ స్మార్ట్‌ఫోన్‌లో లభిస్తుంది.

# విదేశీ విద్యా రుణాలు.. కీలకమైన 7 అంశాలు..



ఇటీవలి కాలంలో విదేశీ విద్యను కోరుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీంతో విద్యా రుణాలకు కూడా డిమాండ్ నెలకొంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన విద్యా రుణాలను అందించే నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ ప్రక్రియలో కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో విద్యా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముందు పరిగణనలోకి తీసుకోవాల్సిన 7 కీలకాంశాలపై అవగాహన కల్పించేందుకే ఈ కథనం.

మొత్తం ఖర్చులపై అవగాహన ఉండాలి: విద్యార్థులు విదేశీ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకున్నప్పుడు ట్యూషన్‌తో పాటు వసతి, జీవన వ్యయాలు, ప్రయాణ ఖర్చులు, బీమా, ఇతరత్రా అనుకోకుండా తలెత్తే ఖర్చులన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. తద్వారా ఎంత రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనేది తెలుస్తుంది. అవసరానికి మించి తీసుకోవడం శ్రేయస్కరం కాదు. ఈ లెక్కలు వేసుకోవడానికి ఎడ్యుకేషన్ లోన్ ఈఎంఐ కాల్‌క్యులేటర్, కాలేజ్ కోర్స్ ఎక్స్‌పెన్సెస్ కాల్‌క్యులేటర్ వంటి టూల్స్ ఉపయోగపడతాయి. సమగ్ర పరిశోధన అవసరం: ఈ దశ పూర్తయ్యాక, అందుబాటులో ఉన్న వివిధ రుణాల ఆప్షన్లు, అర్హతలు, వడ్డీ రేట్లు, మంజూరు విధానాలు, తిరిగి చెల్లింపులకు సంబంధించిన నిబంధనలు, సహ%-%రుణగ్రహీత అవసరాలు, హామీలు, ప్రాసెసింగ్ ఫీజులపై పరిశోధన

ఖర్చులన్నింటికీ సరిపోయేలా ఉండాలి: కొత్త తరం ఎన్‌బీఎఫ్‌సీలు సమగ్ర విద్యా రుణాలను అందిస్తున్నాయి. అంటే ట్యూషన్ ఫీజులు, ప్రయాణ ఖర్చులు, వసతి ఖర్చులు, లెర్నింగ్ డివైజెస్ కొనుగోలు, జీవన వ్యయాలు మొదలైన అన్నింటికీ ఉపయోగపడే విధంగా లోన్స్ ఇస్తున్నాయి. దీనివల్ల ఆర్థిక విషయాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా చదువు, కెరియర్‌పై దృష్టి పెట్టేందుకు వీలవుతుంది.

డాక్యుమెంటేషన్ ప్రధానం: విద్యార్థులు అవసరమైన అన్ని డాక్యుమెంట్ల చెక్‌లిస్ట్ తయారు చేసుకోవాలి. వాటన్నింటినీ సరిగ్గా సమర్పిస్తే సకాలంలో రుణాన్ని మంజూరు చేసే అవకాశాలు మెరుగుపడతాయి. వేల్యుయేషన్‌పై అవగాహన ఉండాలి: రుణ ప్రొఫైల్స్‌ను మదింపు చేసేందుకు విద్యార్థి%-%కేంద్రీకృత విధానాన్ని కొత్త తరం ఎన్‌బీఎఫ్‌సీలు అమలు చేస్తున్నాయి. సహ%-%రుణగ్రహీత ఆర్థిక నేపథ్యంపైనే ఆధారపడకుండా విద్యార్థి అకడమిక్ పనితీరు, ప్రవేశ పరీక్ష స్కోర్లు, ఎంచుకున్న కోర్సు .. యూనివర్సిటీ, భవిష్యత్తు ఉపాధి అవకాశాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి. వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకోవాలి: ముందస్తు అప్రూవల్ ప్రక్రియను పూర్తి చేయడానికి, పత్రాలు తనిఖీ చేయడానికి, రుణాన్ని ఖరారు చేయడానికి ఆర్థిక సంస్థకు కొంత సమయం అవసరవుతుంది. సంస్థను బట్టి అప్రూవల్ ప్రక్రియ వివిధ రకాలుగా ఉంటుంది కాబట్టి వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయానికి రుణం మంజూరయ్యేలా చూసుకోవడానికి వీలవుతుంది.

స్మార్ట్ రీపేమెంట్ వ్యూహం ప్లాన్ చేసుకోవాలి: లోన్ తీసుకున్న తర్వాత నుంచి వడ్డీని కొంత కొంతగా కట్టుకుంటూ వెళ్లడం మంచిది. ఎందుకంటే గ్రేస్ పీరియడ్ ఉన్నప్పటికీ ఆ వ్యవధిలో వడ్డీ పడకుండా ఉండదు. ముందు నుంచి చెల్లించడం ప్రారంభిస్తే విద్యార్థులు ఆర్థికంగా మెరుగైన అలవాట్లను పెంపొందించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది.




న్యూఢిల్లీ: డెట్ మ్యూచువల్ ఫండ్స్‌కు అక్టోబర్‌లో డిమాండ్ ఏర్పడింది. ఏకంగా రూ.1.57 లక్షల కోట్లను డెట్ ఫండ్స్ ఆకర్షించాయి. సెప్టెంబర్ నెలలో ఇదే విభాగం నుంచి రూ.1.14 లక్షల కోట్లు బయటకు వెళ్లిపోగా, మరుసటి నెలలోనే పరిస్థితుల్లో పూర్తి మార్పు కనిపించింది.ముఖ్యంగా డెట్‌లో మొత్తం 16 కేటగిరీలకు గాను 14 విభాగాల్లోకి నికరంగా పెట్టుబడులు వచ్చాయి. దీంతో డెట్ ఫండ్స్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు (ఏయూఎం) 11 శాతం వృద్ధితో అక్టోబర్ చివరికి రూ.16.64 లక్షల కోట్లకు పెరిగాయి. సెప్టెంబర్ చివరికి ఇవి రూ.14.97 లక్షల కోట్లుగా ఉన్నట్టు మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) గణాంకాలు వెల్లడిస్తున్నాయి.




## మ్యూచువల్ ఫండ్ ఎంపిక ఎలా?

ఒక మ్యూచువల్ ఫండ్‌ను దీర్ఘకాలానికి ఎంపిక చేసుకునే సమయంలో గత పనితీరుపై ఆధారపకుండా.. చూడాల్సిన ఇతర అంశాలు ఏవి? %-% వినుత్ రాయ్ కేవలం గత పనితీరుపైనే ఆధారపడడం తప్పుదోవలో పయనించడమే అవుతుంది. ఏదైనా ఒక మ్యూచువల్ ఫండ్ 100 శాతం రాబడులు ఇచ్చిందంటే, అంతకంటే ముందుగానే ఆ పథకంలో ఇన్వెస్ట్ చేసిన వారికి అది విలువ సమకూర్చినట్టు అవుతుంది. కొత్తగా అదే పథకంలో ఇన్వెస్ట్ చేసే వారికి గత పనితీరు కేవలం ఒక సూచికే అవుతుంది. అంతేకానీ భవిష్యత్ రాబడులకు హామీ కాదు. ఒక మ్యూచువల్ ఫండ్ గత పనితీరు అన్నది మార్కెట్ల ఎత్తు, పల్లాల్లో ఎలా పనిచేసిందో తెలుసుకునేందుకు ఉపకరిస్తుంది.కొన్ని ఫండ్స్ నష్టాల నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టొచ్చు. కొన్ని వేగంగా కోలుకుంటాయి. దీనికి కారణం అంతర్గతంగా అవి పెట్టుబడులకు ఎంపిక చేసుకున్న కంపెనీలే. కనుక ఒక ఫండ్‌ను ఎంపిక చేసుకునే ముందు.. పోటీ పథకాలతో పోల్చి చూస్తే పనితీరు ఎలా ఉందన్నది విశ్లేషించాలి. అదే విభాగం సగటు పనితీరు, ఆ విభాగంలోని పోటీ పథకాలతో పోల్చితే మధ్య, దీర్ఘకాలంలో రాబడులు ఎలా ఉన్నాయన్నది పరిశీలించాలి. స్వల్పకాల రాబడులు అంత ఉపయోకరం కాదు. నిర్ణీత కాలంలో పథకంలో రాబడులు స్థిరంగా ఉన్నాయా? అని కూడా చూడాలి. బుల్ మార్కెట్లలో నిదానంగా ర్యాలీ చేసి, మార్కెట్ కరెక్షన్లలో తక్కువ నష్టాలకు పరిమితం చేసే విధంగా పథకం సామర్థ్యాలు ఉండాలి. అలాంటప్పుడు ఆ పథకం రాబడుల పరంగా నిరాశ మిగల్చదు. ఫండ్ మేనేజర్ ట్రాక్ రికార్డు (పనితీరు) కూడా పరిశీలించాలి.పథకం పనితీరు ఫండ్ మేనేజర్ ప్రతిభ వల్లే అయితే, సదరు ఫండ్ మేనేజర్ రాజీనామా చేసి వెళ్లిపోతే అది ప్రతికూలంగా మారొచ్చు. అంతేకాదు ఇన్వెస్టర్ వ్యవహార శైలి కూడా దీర్ఘకాల రాబడులను ప్రభావితం చేస్తుంది. మార్కెట్ల పతనాల్లో ఆందోళన చెందకుండా, పెట్టుబడుల విధానానికి కట్టుబడి ఉండాలి. మార్కెట్ ఉత్థాన పతనాల్లోనూ క్రమం తప్పకుండా ఇన్వెస్ట్ చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

# హైదరాబాద్‌లో రియల్టీ జోరు!

**హైదరాబాద్‌లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దేశంలోని ఏడు మెట్రో నగరాల్లోని ఇళ్ల అమ్మకాల్లో హైదరాబాద్ వాటా 12 శాతంగా ఉంది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్(క్యూ3)లో నగరంలో 12,700 గృహాలు అమ్ముడుపోగా.. 13,900 యూనిట్లు సిద్ధం అయ్యాయి. క్యూ2తో పోలిస్తే విక్రయాలు 16 శాతం క్షీణించగా.. కొత్తగా సిద్ధమైనవి ఒక శాతం పెరిగాయని అనరాక్ తాజా అధ్యయనం వెల్లడించింది.గృహ విక్రయాల్లో పశ్చిమ హైదరాబాద్ హవా కొనసాగుతోంది.**



క్యూ3లో అమ్ముడైన ఇళ్లలో 53 శాతం వెస్ట్ జోన్‌లోనే జరిగాయి. ఆ తర్వాత నార్త్‌లో 28 శాతం, సౌత్‌లో 13 శాతం, ఈస్ట్‌లో 4 శాతం, సెంట్రల్ హైదరాబాద్‌లో ఒక శాతం విక్రయాలు జరిగాయి. నగరంలో అపార్ట్‌మెంట్ల చదరపు అడుగు ధర సగటున రూ.7,150లుగా ఉన్నాయి.

**లక్ష దాటిన ఇన్వెంటరీ..**

హైదరాబాద్‌లో తొలిసారిగా ఇన్వెంటరీ లక్ష యూనిట్లను దాటింది. ఈ ఏడాది మూడో త్రైమాసికం నాటికి నగరంలో 1.01 లక్షల గృహాల ఇన్వెంటరీ ఉంది. దేశంలోని ఇన్వెంటరీలో 18 శాతం నగరానిదే. అత్యధికంగా పశ్చిమ హైదరాబాద్‌లో 60 శాతం, నార్త్‌లో 25 శాతం ఇన్వెంటరీ ఉంది.

**3%-%5 శాతం ధరల వృద్ధి..**

నగరంలో మూడు నెలల్లో గృహాల అద్దెలు 1%-%4 శాతం, అపార్ట్‌మెంట్లలో చదరపు అడుగుకు ధరలు 3%-%5 శాతం మేర పెరిగాయి. ఆదిభట్లలో చ.అ. ధర సగటు రూ.4,650, ఎల్బీనగర్‌లో రూ.6,800, మియాపూర్‌లో 6,700, కొండాపూర్‌లో రూ.8,600, గచ్చిబౌలీలో రూ.8,900లుగా ఉన్నాయి. ఇక అద్దెలు డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్‌లకు నెలకు ఆయా ప్రాంతాల్లో రూ.14 వేల నుంచి రూ.42 వేలుగా ఉన్నాయి.

**లగ్జరీ గృహాలే ఎక్కువ..**

నగరంలో క్యూ3లో 13,900 యూనిట్లు సిద్ధం కాగా.. లగ్జరీ గృహాలు అత్యధికంగా ఉన్నాయి. రూ.1.5 కోట్లకు పైగా ధర ఉన్న ప్రీమియం ఇళ్ల వాటా 60 శాతంగా ఉంది. విభాగాల వారీగా చూస్తే.. రూ.40%-%80 లక్షల ధర ఉన్న గృహాల వాటా మూడు శాతం, రూ.80 లక్షల నుంచి రూ.1.5 కోట్ల ఉన్న యూనిట్ల వాటా 37%, రూ.1.5%-%2.5 కోట్ల ధర ఉన్న ఇళ్ల వాటా 40%, రెండున్నర కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న యూనిట్ల వాటా 20 శాతంగా ఉంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## ఢిల్లీ ఫ్రాంచైజీని వీడటంపై స్పందించిన రిషభ్ పంత్

ఐపీఎల్ మెగా వేలాన్ని (2025) నవంబర్ 24, 25వ తేదీల్లో జెడ్డా (సౌదీ అరేబియా)లో నిర్వహించనున్నారు. నవంబర్ 24న భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేలం ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మెగా వేలంలో అందరి దృష్టి రిషభ్ పంత్ పైనే ఉంది. అత్యధిక ధర అతడికే దక్కుతుందని ఊహాగానాలు వస్తున్నాయి. పంజాబ్, సీఎస్కే, ఆర్సీబీ జట్లు అతడిని తీసుకోవడానికి భారీ మొత్తం వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలుస్తోంది. ఢిల్లీ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన పంత్‌ను ఆ జట్టు రిటైన్ చేసుకోలేదు. ఈనేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ పంత్‌ను ఢిల్లీ రిటైన్ చేసుకోకపోవడానికి గల కారణాలను స్టార్‌స్పోర్ట్స్ నిర్వహించిన కార్యక్రమంలో విశ్లేషించాడు. రిటెన్షన్ ఫీజులో విషయంలో పంత్ ఫ్రాంచైజీతో విభేదించి ఉండొచ్చని గావస్కర్ పేర్కొన్నారు. దీనిపై రిషభ్ పంత్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. ఢిల్లీ ఫ్రాంచైజీని వీడటానికి డబ్బుతో సంబంధం లేదని పేర్కొన్నాడు. 'నా రిటెన్షన్ అంశం డబ్బుతో ముడిపడి లేదని నేను కచ్చితంగా చెప్పగలను' అని గావస్కర్ మాట్లాడిన వీడియోకు పంత్ ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించాడు.

పంత్‌ను తిరిగి దక్కించుకుంటుంది అయితే, పంత్‌ను తిరిగి దక్కించుకోవడానికి ఢిల్లీ ప్రయత్నిస్తుందని సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు. "ఢిల్లీ కచ్చితంగా రిషభ్ పంత్‌ను జట్టులోకి (మెగా వేలంలో) తీసుకురావాలని కోరుకుంటుంది. కొన్నిసార్లు ఒక ఆటగాడిని రిటైన్ చేయాలనుకున్నప్పుడు ఆశించిన ఫీజుల గురించి ప్లేయర్, ఫ్రాంచైజీల మధ్య చర్చ జరుగుతుంది. రిటైన్ అయిన కొంతమంది ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు మొదటి రిటెన్షన్ రుసుము కంటే ఎక్కువ చెల్లించారు.



# ఆసీస్ క్లీన్‌స్వీప్

### 3-0తో పాక్‌పై సిరీస్ కైవసం

హెూబర్ట్: సొంతగడ్డపై పాకిస్థాన్ చేతిలో వన్డే సిరీస్ కోల్పోయిన ఆస్ట్రేలియా టీ20లలో మాత్రం దుమ్మురేపింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన మూడో టీ20లో ఆసీస్ 7 వికెట్ల తేడాతో గెలిచి 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాక్.. 18.1 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. బాబర్ ఆజమ్ (41) టాప్ స్కోరర్ కాగా మిగిలిన బ్యాటర్లంతా విఫలమయ్యారు. ఛేదనను ఆసీస్.. 11.2 ఓవర్లలోనే పూర్తి చేసింది. మార్కస్ స్టోయినిస్ (27 బంతుల్లో 61 నాటౌట్, 5 ఫోర్లు, 5 సిక్సర్లు) ధాటిగా ఆడాడు. స్టోయినిస్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', జాన్సన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' దక్కాయి.

# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్.. భారత జట్టు ప్రకటన!

### స్టార్ ప్లేయర్‌పై వేటు



ఆస్ట్రేలియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు 16 మంది సభ్యులతో కూడిన భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. అదే విధంగా ఎప్పటిలాగే ఆమెకు డిప్యూటీగా స్మృతి మంధాన వ్యవహరించనుంది. అయితే ఈ జట్టులో భారత స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మకు చోటు దక్కలేదు. జట్టు ఎంపికకు షఫాలీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు. అయితే ఆమెను పక్కన పెట్టడానికి గల కారణాన్ని అయితే సెలక్టర్లు వెల్లడించలేదు. షెఫాలీ మాత్రం ప్రస్తుతం పెద్దగా ఫామ్‌లో లేదు. ఇటీవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో షఫాలీ వర్మ కేవలం 56 పరుగులు మాత్రమే చేసింది. ఆమె వన్డేల్లో హాఫ్ సెంచరీ సాధించి ఏడాది దాటింది. మరోవైపు హర్లీన్ డియాల్, టిటాస్ సాధు తిరిగి జట్టులోకి వచ్చారు. హర్లీన్ చివరగా భారత్ తరపున 2023లో ఆడింది. అప్పటి నుంచి జట్టుకు దూరంగా ఉంటుంది. డిసెంబర్ 5న బ్రిస్బేన్ వేదికగా జరగనున్న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది.

**భారత మహిళల జట్టు**

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రియా పునియా, జెమిమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, మిన్ను మణి, ప్రియా మిశ్రా, రాధా యాదవ్, టిటాస్ సాధు , అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, సైమా ఠాకూర్

## టీమిండియాతో తొలి టెస్ట్..

# ఆసీస్ తుది జట్టు ఇదే..!

**క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సమయం ఆసన్నమైంది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే ఈ ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ నవంబర్ 22 నుంచి ప్రారంభం? కానుంది. తొలి టెస్ట్ పెర్త్ వేదికగా జరుగనుంది. ఈ సిరీస్ ఫలితం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ బెర్త్‌లను ఖరారు చేస్తుంది. ఈ కారణంగా ఈ సిరీస్‌కు ప్రాధాన్యత మరింత పెరిగింది. భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు చేరాలంటే ఈ సిరీస్‌లో ఆసీస్‌ను 4-0 తేడాతో ఓడించాల్సి ఉంది. ఇలా జరగడం అంత ఆషామాషి విషయమేమీ కాదు.**



ఆసీస్‌ను వారి సొంతగడ్డపై ఓడించాలంటే భారత్ ఎంతో శ్రమించాల్సి ఉంటుంది. భారత్ ఈ సిరీస్‌కు ముందు స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం (0-3 తేడాతో సిరీస్ కోల్పోయింది) ఎదుర్కొంది. దీని ప్రభావం బీజీటీపై ఎంతో కొంత ఉంటుంది. మరోవైపు ఈ సిరీస్‌కు ముందు టీమిండియాను గాయాల సమస్య వేధిస్తుంది. తొలి టెస్ట్‌కు శుభ్‌మన్ గిల్ అందుబాటులో ఉండడని సమాచారం. వ్యక్తిగత కారణాల (రెండో సారి తండ్రైనందున) చేత రోహిత్ తొలి టెస్ట్‌కు దూరం కానున్న విషయం తెలిసిందే.


**నలుగురు పేసర్లతో అటాక్ చేయనున్న ఆసీస్**

తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా టీమిండియాను నలుగురు పేసర్లతో అటాక్ చేయనుంది. పేస్ త్రయం పాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్‌తో పాటు మిచ్ మార్ష్ టీమిండియాపై నిప్పులు చెరగనున్నారు. పెర్త్ పిచ్ పేసర్లకు అనుకూలంగా ఉంటుంది. భారత బ్యాటర్లు ఆసీస్ పేసర్లను ఏమేరకు ఎదుర్కొంటారో వేచి చూడాలి. ఆసీస్ బ్యాటింగ్ విభాగం విషయానికొస్తే.. డేవిడ్ వార్నర్‌కు రీప్లేస్‌మెంట్‌గా నాథన్ మెక్‌స్వీని బరిలోకి దిగడం దాదాపు ఖరారైపోయింది. మెక్‌స్వీని.. ఉస్మాన్ ఖ్వాజాతో కలిసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. వన్‌డౌన్‌లో మార్నస్ లబూషేన్ బరిలోకి దిగనుండగా.. స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో బరిలోకి దిగుతాడు. ఐదో స్థానంలో ట్రవిస్ హెడ్ బరిలోకి దిగనుండగా.. ఆల్‌రౌండర్‌గా మిచ్ మార్ష్.. వికెట్‌కీపర్‌గా అలెక్స్ క్యారీ బరిలో ఉంటారు. తొలి టెస్ట్‌లో ఆసీస్ ఏకైక స్పిన్నర్‌తో బరిలోకి దిగనుంది. స్పిన్ విభాగం నుంచి నాథన్ లియోన్ బరిలో ఉంటాడు.

**భారత్‌తో తొలి టెస్ట్ ఆసీస్ తుది జట్టు (అంచనా)..**

ఉస్మాన్ ఖ్వాజా, నాథన్ మెక్‌స్వీని, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్, ట్రవిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ క్యారీ, నాథన్ లియోన్, పాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్

## ఒకే జట్టులో మహ్మద్ షమీ బ్రదర్స్..



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024-25 కోసం బెంగాల్ క్రికెట్ అసోషియేషన్ తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు సుదీప్ కుమార్ ఘరామి కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. దాదాపు ఏడాదిగా వైట్‌బాల్ క్రికెట్‌కు దూరంగా ఉన్న ఇండియన్ స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి ఈ జట్టులో చోటు దక్కింది.%షమీ ఇటీవలే రంజీ ట్రోఫీ 2024-25లో తిరిగి మైదానంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. తన రీ ఎంట్రీ మ్యాచ్‌లోనే 6 వికెట్లతో ఈ సీనియర్ బౌలర్ సత్తచాటాడు. ఇప్పుడు వైట్ బాల్ ఫార్మాట్లో తన విశ్వరూపాన్ని ప్రదర్శించేందుకు ఈ బెంగాల్ స్టార్ సిద్ధమయ్యాడు. కాగా ఈ జట్టులో మహ్మద్ షమీ సోదరుడు మహ్మద్ కైఫ్‌కు కూడా బెంగాల్ సెలక్టర్లు చోటిచ్చారు. నవంబర్ 23 నుంచి ఈ దేశవాళీ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో బెంగాల్ జట్టు హైదరాబాద్, మేఘాలయ, మధ్యప్రదేశ్, మిజోరాం, బీహార్, రాజస్థాన్, పంజాబ్‌లతో పాటు గ్రూప్-ఎలో ఉంది.

బెంగాల్ జట్టు: సుదీప్ కుమార్ ఘరామి (కెప్టెన్), అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), సుదీప్ ఛటర్జీ, షాబాజ్ అహ్మద్, కరణ్ లాల్, రిటిక్ ఛటర్జీ, రిత్విక్ రాయ్ చౌదరి, షకీర్ హబీబ్ గాంధీ (వికెట్ కీపర్), రంజోత్ సింగ్ ఖైరా, ప్రయాస్ రే బర్మన్ (వికెట్ కీపర్), అగ్నివ్ పాన్ (వికెట్ కీపర్), ప్రదీప్త ప్రమాణిక్, సాక్షం చౌదరి, మహ్మద్ షమీ, ఇషాన్ పోరెల్, మహ్మద్ కైఫ్, సూరజ్ సింధు జైస్వాల్, సయన్ ఘోష్, కనిష్క్ సేథ్ మరియు సౌమ్యదీప్ మండల్.

## రన్నరప్ శిబి శ్రీనివాస్



హైదరాబాద్: చదరంగోత్సవ ఆలిండియా ఓపెన్ ఫిడే రేటెడ్ చెస్ టోర్నమెంట్‌లో తెలంగాణ ప్లేయర్ శిబి శ్రీనివాస్ ఐన్‌స్టీన్ రన్నరప్‌గా నిలిచాడు. బెంగళూరులోని బీఎంఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం ముగిసిన ఈ టోర్నీలో 21 ఏళ్ల శిబి శ్రీనివాస్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు.% తొమ్మిది రౌండ్లపాటు జరిగిన ఈ టోర్నీలో శిబి శ్రీనివాస్‌తోపాటు మరో ఇద్దరు కరణం నాగ సాయి సార్థక్ (కర్ణాటక), అవిరత్ చౌహాన్ (మహారాష్ట్ర) 7.5 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను వర్గీకరించగా... శిబి శ్రీనివాస్‌కు రెండో స్థానం, సాయి సార్థక్‌కు మూడో స్థానం, అవిరత్‌కు నాలుగో స్థానం ఖరారయ్యాయి. 8 పాయింట్లతో ప్రశాంత్ నాయక్ (కర్ణాటక) విజేతగా నిలిచాడు. శిబి శ్రీనివాస్ ఈ టోర్నీలో ఏడు గేముల్లో గెలిచి, ఒక గేమ్‌ను 'డ్రా' చేసుకొని, మరో గేమ్‌లో ఓడిపోయాడు. ప్రణవ్ వసంత్ కుమార్ రావు, తోట విధు, అద్వైత్, హరి అన్నామలై, ఆనంది, వినాయక్ కులకర్ణి, రవి గోపాల్ హెగ్డేలపై శిబి శ్రీనివాస్ గెలిచాడు. సంపత్ కుమార్ తిరునారాయణన్ చేతిలో ఓడిన శిబి... సాయి సార్థక్‌తో గేమ్‌ను 'డ్రా'గా ముగించాడు. రన్నరప్‌గా నిలిచిన శిబి శ్రీనివాస్‌కు రూ. 40 వేల ప్రైజ్‌మనీతోపాటు ట్రోఫీ లభించింది.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## గత ఐదేళ్లపాలనలో 20 ఏళ్లు వెనక్కి పోలవరం

### దయాఫ్రం వాల్ ఉందోలేదో తెలియదు

### మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ అసెంబ్లీలో పోలవరం ప్రాజెక్టుపై చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ప్రాజెక్టు గురించి వివరించారు. దయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఫేజ్ %-% 1, ఫేజ్ %-% 2 అని ఏ రోజూ మేం చెప్పలేదన్నారు. పోలవరంతో పాటుగా చింతలపూడి, హంద్రీనీవాలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్‌ను విధ్వంసం చేయడమే లక్ష్యంగా పని చేశారని విమర్శించారు. 2014-19 గత టీడీపీ పాలనలో 7 లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే రూ.72 వేల కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించామన్నారు. గత ఐదేళ్ల పాలనలో 12 లక్షల కోట్ల బడ్జెట్ ఉంటే ఇరిగేషన్‌కు 38 వేల కోట్లు మాత్రమే కేటాయించారని చెప్పారు. గత ఐదేళ్ల పాలనలో పోలవరం 20 ఏళ్లు వెనక్కి పోయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌కు విడుదల చేసిన నిధులను గత ప్రభుత్వంలో డైవర్ట్ చేశారన్నారు. గత ఐదు నెలల్లోనే వారానికి రెండు సార్లు రివ్యూ పెట్టుకుంటూ ఇరిగేషన్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. నదుల అనుసంధానం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## మణిపుర్‌లో శాంతిభద్రతలు అదుపుతప్పాయి

**ణిపుర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోంది**

**ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు జోక్యం చేసుకోవాలి**

**రాష్ట్రపతి జోక్యంతోనే మణిపుర్‌లో మళ్లీ శాంతి**

**రాష్ట్రపతిని కోరిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**



ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కొంతకాలంగా మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు ఆయన రెండు పేజీల లేఖ రాశారు. మణిపుర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మణిపుర్‌లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల కారణంగా ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. లక్షలాది మంది రోడ్డున పడ్డారన్నారు. కేవలం రాష్ట్రపతి జోక్యం చేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, మళ్లీ మణిపుర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించగలుగుతారని లేఖలో పేర్కొన్నారు.

## విశాఖలో లా స్టూడెంట్‌పై సామూహిక అత్యాచారం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** కామాంధులు రెచ్చిపోతున్నారు. తప్పులు చేయవద్దని పోలీసులు వార్నింగ్ ఇచ్చినా పట్టించుకోలేదు. లేటెస్ట్‌గా న్యాయ విద్య స్టూడెంట్‌పై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు నలుగురు యువకులు. ఈ ఘటనపై బాధితురాలు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అత్యాచారం సమయంలో బాధితురాలిని నగ్నంగా వీడియోలు తీసి బెదిరించారు. ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నిందితుల్లో ఒకరు బాధితురాలితో రెండు నెలల నుంచి పరిచయం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం ఘటనపై విచారణ జరుగుతోందన్నారు. పోలీసుల విచారణలో ఇంకెన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో చూడాలి. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సివుంది.

## నాపై అసత్య ప్రచారాలు చేస్తోంది

**అసత్య ప్రచారానికి బీజేపీ రూ.500 కోట్లు ఖర్చు చేసింది**

**ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోంది**

**సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు**

**రాంచి,(క్రైమ్ మిర్రర్):** తనపై అసత్య ప్రచారం చేసేందుకు బీజేపీ భారీ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతోందంటూ ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు చేశారు. ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బీజేపీ తనపై చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా రియాక్ట్ అయ్యారు. ప్రజల్లో నాపై విద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు కాషాయ పార్టీ ట్రై ఏకంగా రూ. 500 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అలాగే, రాష్ట్రంలోని సంకీర్ణ సర్కార్ గురించి అసత్య ప్రచారం చేసేందుకు 9 వేలకు పైగా వాట్సప్ గ్రూప్‌లను సృష్టించిందన్నారు. కానీ, నేను ఝార?ండ్ బిడ్డని.. ఈ గడ్డపై ఇలాంటి సంస్కృతికి తావు లేదని పిలుపునిచ్చారు. అలాంటి పనులు ఎప్పటికీ చేయలేనని సీఎం హేమంత్ సోరెన్ చెప్పుకొచ్చారు. ఇక, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి కొందరిని ప్రచారానికి కాషాయం పార్టీ తీసుకొచ్చిందని ఝార?ండ్ సీఎం ఆరోపించారు. వారితో నాకు వ్యతిరేకంగా మాట్లాడించి.. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తుందన్నారు. ఇందు కోసం ఒక్క నియోజకవర్గంలోనే రూ.కోటికి పైగా ఖర్చు పెట్టింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఎన్నికల ప్రచారం చేయకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. ఎన్నికల బాండ్లు, నకిలీ ఔషధాలు, నకిలీ వాక్సిన్లతో మేము ప్రజల జీవితాలతో ఆడుకోలేదని భారతీయ జనతా పార్టీపై ముఖ్యమంత్రి సోరెన్ మండిపడ్డారు.

## అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

**ఇంకా రాజధానిగా కొనసాగించాలా**

**వైరల్‌గా మారిన శశిథరూర్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ (క్రైమ్ మిర్రర్):** అత్యంత కాలుష్యనగరంగగా మారిన ఢిల్లీని రాజధానిగా ఇంకా కొనసాగించడం అవసరమా అని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ప్రశ్నించారు. దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది. దీనికితోడు పొగమంచు కప్పేయడంతో గాలి నాణ్యతా సూచీ అత్యంత తీవ్రస్థాయికి పడిపోయింది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో దిల్లీ దేశ రాజధానిగా కొనసాగాల్సి ఉందా అని ప్రశ్నించారు. కాలుష్య నగరాల జాబితా గణాంకాలకు సంబంధించి ఓ టేబుల్‌ను పోస్ట్ చేసిన థరూర్.. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా దిల్లీ మారింది. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. రెండో అత్యంత కాలుష్య నగరం ఢాకాతో పోలిస్తే దిల్లీలో ప్రమాద స్థాయి 5 రెట్లు ఎక్కువగానే ఉంది. ఇలాంటి విపత్కర పరిస్థితిని కొన్నేళ్లుగా చూస్తున్నా, కేంద్రం మాత్రం దీని గురించి పట్టించుకోవట్లేదు. నవంబరు నుంచి జనవరి మధ్య ఈ నగరం

# వాడివేడిగా సాగిన ఏపీ శాసనమండలి

## పలు అంశాలపై ప్రభుత్వం, ప్రతిపక్షాలమధ్య మాటల యుద్ధం

**దనపల్లె ప్రభుత్వ దస్త్రాల దహనం అంశం విమర్శలు**

**కేసులో ఎలాంటివారున్నా వదిలిపెట్టేది లేదన్న మంత్రి**

**రుషికొండ ప్యాలెస్ వ్యవహారంపైనా వాడివేడిగా చర్చ**



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** మదనపల్లె ప్రభుత్వ దస్త్రాల దహనం అంశం శాసనమండలిని కుదిపేసింది. ఈ కేసులో ఎలాంటివారున్నా వదిలిపెట్టేది లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం సభలో మదనపల్లె దస్త్రాల ఘటనకు సంబంధించి టీడీపీ సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై మాట్లాడిన రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేరు ప్రస్తావించారు. వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం చోటు చేసుకుంది.విచారణ జరుగుతున్న సమయంలో వ్యక్తుల పేర్లు ఎలా ప్రకటిస్తారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సభ్యులపై బురద జల్లడం సరికాదన్నారు. రికార్డుల నుంచి ప్రకటించిన వ్యక్తుల పేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈలోగా ఛైర్మన్ జోక్యం చేసుకుని సభ్యులను వారించే ప్రయత్నం చేశారు. వ్యక్తుల పేర్లు వెల్లడించకుండా మాట్లాడాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ నోరు విప్పారు. సీఐడీ దర్యాప్తులో ఉన్న అంశాలను తాను ప్రస్తావించానని అన్నారు. మొత్తం 2,400 ఫైళ్లకు నిప్పు పెట్టారని తెలిపారు. ఘటన విషయం తెలియగానే అధికారులు, పోలీసులు అక్కడి వెళ్లారని తెలిపారు మంత్రి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దస్త్రాలు తగలబడినట్టు అక్కడ ఎలాంటి ఆనవాళ్లు లేవన్నారు. కుట్ర పూరితంగా ఘటన జరిగినట్టు కనిపించిందన్నారు. సీసీటీవీ కెమెరా అప్పుడు పని చేయకపోవడం, మోటారు ఆయిల్ అక్కడ ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ క్రమంలో సీఐడీ దర్యాప్తుకు ఆదేశించామన్నారు. ఘటనలో కొందరి మాజీ అధికారుల పేర్లు ప్రస్తావించారు మంత్రి అనగాని. వీరంతా మాజీ మంత్రి అనుచరులుగా ఉన్నారని వివరించారు. దీనిపై సీఐడీ లోతుగా విచారణ చేస్తోందని, దాన్ని నిర్ధారించాల్సి వుందన్నారు. మదనపల్లెలో మొత్తం 13, 445 ఎకరాలు ఉండగా, చట్ట ప్రకారం జరిగింది 8,882 ఎకరాలని అన్నారు. చట్ట ప్రకారం కాకుండా 4,500 ఎకరాలని తేల్చి చెప్పారు మంత్రి అనగాని సత్యప్రసాద్. సాక్షాలను బూడిద చేశారన్నారు. అందులో నుంచి అసలు విషయాలు బయటకు వస్తాయని తెలిపారు. మరోవైపు రుషికొండ ప్యాలెస్ వ్యవహారంపై వైసీపీ డిఫెన్సులో పడిపోయింది. మంత్రుల నుంచి ఎదురుదాడి మొదలుకావడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. చివరకు వాటిని వైసీపీ ప్రభుత్వ భవనాలుగా తేల్చేసింది. ప్రభుత్వం మీది.. ఏం చెయ్యాలో చేసుకోండంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు వైసీపీ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ. రుషికొండ ప్యాలెస్ అంశంపై మండలిలో ఎమ్మెల్సీ రామారావు పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందర్భంగా టూరిజం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. అక్కడ హరిత రిసార్ట్స్ వల్ల ఏడాదికి 7 కోట్లు నుంచి 16 కొట్ల వరకు ఆదాయం వచ్చేదన్నారు. 58 గదులతో అద్భుతమైన హరిత రిసార్ట్స్ ఉండేదన్నారు. వాటిని పడగొట్టి ప్యాలెస్‌ను కట్టారన్నారు. దీనివల్ల రుషికొండకు అపారమైన నష్టం కలిగిందన్నారు. రాష్ట్రంలో ఈ తరహా బీచ్ ఎక్కడా లేదన్నారు. ప్యాలెస్ కట్టి దాన్ని ఏడు బ్లాకులు విభజించారన్నారు. తొలుత అప్లికేషన్ పెట్టినప్పుడు బెటర్ రిసార్ట్స్ చేస్తామని చెప్పి, ఏడాది కిందట ముఖ్యమంత్రి నివాసమంటూ మాట్లాడారని దుయ్యబట్టారు సదరు మంత్రి. ఇందుకోసం 481 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. లోపల ఇంద్రభవనం మాదిరిగా ఉందన్నారు. బెటర్ రిసార్ట్స్ అన్నప్పుడు, నిర్మాణం సమయంలో మిగతావారిని ఎందుకు అనుమతించలేదని ఎదురుదాడి మొదలుపెట్టారు.జీవోలన్నీ ఒక్కసారి పరిశీలించాలని ఛైర్మన్‌కు వివరించారు మంత్రి దుర్గేష్. అన్నింటినీ మీ దగ్గర పెడతామన్నారు. దీనిపై తేల్చాలని మంత్రి డిమాండ్ చేశారు. ఓపెన్ డిబేట్‌కు మేం సిద్ధమేనని సవాల్ విసిరారు మంత్రి. ఎక్కువ ఏరియాను ధ్వంసం చేశారని, దీనిపై విచారణ జరుగుతోందని, త్వరలో నివేదిక వస్తుందన్నారు.ఈలోగా మంత్రి అచ్చెన్నాయుడు జోక్యం చేసుకున్నారు. 26000 ఎస్ఎఫ్‌టీలో ప్యాలెస్‌ను నిర్మించారన్నారు. అక్కడ ఖర్చు చేసిన నిధులతో 2,600 మంది పేదలకు ఇళ్లు కట్టించవచ్చన్నారు. ప్యాలెస్ చూస్తే గుండె ఆగిపోతుందన్నారు. మీరు వస్తామంటే బస్సు వేసి ముమ్మిల్ని తీసుకెళ్లి చూపిస్తామన్నారు. క్షమాపణలు చెప్పాల్సిందిపోయి, ఎదురుదాడి చేస్తారా అంటూ మండిపడ్డారు మంత్రి.వెంటనే ప్రతిపక్ష నేత బొత్స మాట్లాడుతూ.. ప్రభుత్వ భవనాల కోసం కట్టామన్నారు. అందులో ముఖ్యమంత్రి లేదా ప్రధాని ఎవరైనా ఉండొచ్చనని అన్నారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ప్యాలెస్‌ను పరిశీలించారన్నారు. అది ప్రభుత్వ భవనమని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది మీరేనని అన్నారు. ఏం చేస్తారో చేయ్యాలంటూ తన ప్రసంగాన్ని విపక్ష నేత బొత్స ముగించారు.

## చైనా విదేశాంగ మంత్రితో జైశంకర్ భేటీ..

**సరిహద్దు ప్రాంతాల్లో బలగాల ఉప సంహారణపై చర్చ**

**ఇరు దేశాలు మధ్య చర్చల్లో పురోగతి**

**స్వాగతించదగ్గ విషయమన్న కేంద్రమంత్రి జైశంకర్**



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో కొనసాగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా కేంద్రమంత్రి జైశంకర్ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో వాస్తవాధీన రేఖ వెంబడి బలగాల ఉప సంహరణ విషయంలో ఇరు దేశాలు కొంత పురోగతి సాధించాయని చెప్పుకొచ్చారు. ఇది స్వాగతించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఇది ఇతర అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని చెప్పుకొచ్చారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు తదుపరి కార్యాచరణపై చర్చలు జరిపినట్లు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ చెప్పుకొచ్చారు. అలాగే, అంతర్జాతీయ రాజకీయాల్లో ఇరు దేశాల ప్రాముఖ్యతను ఈ భేటీలో తమకు గుర్తు చేసిందని వెల్లడించారు. ఇక, 2020 జూన్ 15వ తేదీన తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్- చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు మరణించారు. చైనా సైనికులు కూడా భారీగా చనిపోయారు. కానీ ఆ సంఖ్యను తెలపలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత కొనసాగింది. వాటిని నివారించేందుకు భారత్- చైనా మధ్య అనేక దఫాల చర్యలు జరిగాయి. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాజాగా ముగింపు పలుకుతూ ఇటీవల ఇరు దేశాలు కీలక గస్తీ ఒప్పందం చేసుకున్నాయి. కాగా ఈ నేపథ్యంలోనే అక్కడ ఓ ఆసక్తికరమైన ఘటన జరిగింది. ఈ సమ్మిట్ తర్వాత సంప్రదాయంగా ప్రపంచ దేశాధినేతలు దిగే ఫోటోలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో, ఇటలీ ప్రధాని జార్జియా మెలొనీలు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. అయితే, ఫొటో దిగే సమయంలో బైడెన్, ట్రూడోలు ద్వైపాక్షిక అంశాలపై చర్చ జరుపుతున్నట్లు సమాచారం. అయితే, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్ల నాయకులంతా రాక ముందే పలువురు దేశాధినేతలు ఫొటో దిగేశారని అమెరికాకు చెందిన ఓ అధికారి చెప్పుకొచ్చారు.

## థాయిలాండ్‌లో నరకయాతన

### 80గంటల పాటు చిక్కుకున్న ప్రయాణికులు

న్యూఢిల్లీ,నవంబర్19(ఆర్ఎన్ఎ): థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి బయలుదేరిన ఎయిరిండియా ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురైంది. విమానంలో పలుమార్లు సాంకేతిక లోపం తలెత్తడంతో వారంతా 80 గంటలుగా ఆ దేశంలోనే చిక్కుపోయారు. ఈ మేరకు సంఘటనకు సంబంధించి ప్రయాణికులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు వైరల్‌గా మారాయి. ఎయిరిండియాకు చెందిన ఓ విమానం 100 మందికి పైగా ప్రయాణికులతో నవంబరు 16న థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి బయలుదేరింది. టేకాఫ్ అయిన కాసేపటికే దానిలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో గంటల పాటు ప్రయాణికులు వేచి చూడాల్సి వచ్చింది. అలా 80 గంటలుగా థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో చిక్కుకుపోయాం అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. దిల్లీకి వెళ్లేందుకు ప్రయాణికులంతా సిద్ధమయ్యారు. కానీ, విమానంలో చిన్న సాంకేతిక లోపం తలెత్తినట్లు ఎయిర్‌లైన్స్ మాకు తెలియజేసింది. దీంతో తొలుత ఆరు గంటల పాటు ఎయిర్‌పోర్టులోనే వేచి చూశాం. ఆ తర్వాత సిద్ధంగా ఉన్న విమానంలో మమల్ని ఎక్కించారు. టేకాఫ్ అయిన రెండు గంటల తర్వాత ఫుకెట్‌లో మళ్లీ విమానాన్ని ల్యాండ్ చేశారు. మరోసారి సాంకేతిక లోపం కారణంగానే అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు సిబ్బంది తెలిపారు. అలా 80 గంటలుగా ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయాం. చిన్నారులు, పెద్దలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఓ ప్రయాణికుడు పోస్టు పెట్టాడు. ఈ సంఘటనపై ఎయిర్‌లైన్స్ సంబంధిత వర్గాలు స్పందించాయి. టేకాఫ్ తర్వాత సాంకేతిక లోపం కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ప్రయాణికులకు వసతులు కల్పించాం. కొందరిని వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేశాం. మరో 40 మంది ఇప్పటికీ ఫుకెట్‌లోనే ఉన్నారు. మరి కొన్ని గంటల్లో వారిని కూడా సురక్షితంగా పంపించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నాయి.



# ఎట్టకేలకు ఎమర్జెన్సీ విడుదల ఖరారు

బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ మేరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 17న 'ఎమర్జెన్సీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని కంగనా రనౌత్ స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'భారత దేశంలో శక్తిమంతమైన మహిళ చరిత్ర, దేశ విధిని మార్చిన క్షణాలు వచ్చే ఏడాది జనవరి 17న మీ ముందుకు రాబోతున్నాయి' అంటూ పేర్కొన్నారు.

# షారుఖ్ ఖాన్ తరువాత ఆ రికార్డు అల్లు అర్జున్‌దే



అభిమానుల ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అదివారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. అయితే ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్‌కు సంబంధించి ఉత్తరాదిలో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమా ట్రైలర్ వేడుకను బిహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ వేడుకతో అరుదైన రికార్డును నమోదు చేశాడు అల్లు అర్జున్. ఇప్పటివరకు ఉత్తరాదిలో ఏ నటుడికి రాని విధంగా.. ఒక హీరో సినిమా వేడుకకు 2 లక్షల మందికి పైగా హాజరు అయినట్లు తెలుస్తుంది. ఇంతకుముందు ఈ రికార్డు షారుఖ్ ఖాన్ పేరిటా నమోదు అయ్యింది. 2011లో షారుఖ్ నటించిన డాన్ 2 సినిమాకి పాట్నాలో ఇదే రేంజ్‌లో అభిమానులు రాగా.. ఇప్పుడు మళ్లీ అదే రేంజ్‌లో కనిపించడంతో ఇండియాకి కొత్త సూపర్ స్టార్ వచ్చాడని.. షారుఖ్ తర్వాత ఆ రేంజ్ ఉన్న హీరో అల్లు అర్జున్ మాత్రమేనని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు ముంబై పుష్ప 2 ప్రమోషన్స్‌లో భాగంగా షారుఖ్ ఖాన్ చీఫ్ గెస్ట్‌గా హాజరు కాబోతున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే.. ముంబై మొత్తం అట్టుడికి పోతుందని టాక్.

# మహాదేవ్ శాస్త్రీగా మోహన్‌బాబు

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే సినిమాలోని పలు పాత్రలను పరిచయం చేసిన డైరెక్టర్ తాజాగా మోహన్ బాబు లుక్ షేర్ చేశాడు. ఇందులో మహదేవ్ శాస్త్రిగా కనిపించనున్నట్టు తెలియజేస్తూ ప్రీ లుక్ విడుదల చేశారు. ఫుల్ లుక్‌ను నవంబర్ 22న లాంచ్ చేయనున్నట్టు తెలియజేశారు. ఇందులో మోహన్ బాబు పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతున్నట్టు ప్రీ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక కన్నప్ప నుంచి తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక–గిలక పాత్రలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయగా.. స్టిల్స్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించబోతున్నాడు.




# ఆ వార్తలు అవాస్తవం : కస్తూరి


తమిళనాడులోని తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ప్రముఖ సినీ నటి కస్తూరిని చెన్నై పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆమెకు చెన్నై ఎగ్మోర్ కోర్టు రిమాండ్ విధించింది. ఈ నెల 29 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు పోలీసులు కస్తూరిని చెన్నైలోని ఎగ్మోర్ పుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే, అంతకుముందు ఆమె అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ వార్తలను అరెస్ట్‌కు ముందు కస్తూరి ఖండించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని స్పష్టం చేశారు. 'నేను పరారీలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. అందులో ఎలాంటి నిజం లేదు. నేను ఎక్కడికీ పారిపోలేదు. ఎక్కడా దాక్కోలేదు. షూటింగ్ కోసం హైదరాబాద్‌కు వచ్చాను. ఇక్కడ నా ఇంట్లోనే ఉన్నాను. రోజూ షూటింగ్‌కు వెళ్లి ఇంటికి వస్తున్నాను. నా దగ్గర సెల్‌ఫోన్ కూడా లేదు. నా లాయర్‌కు ఇచ్చాను. పోలీసులకు పూర్తిగా సహకరిస్తాను' అని కస్తూరి తెలిపారు. రీసెంట్‌గా తమిళనాడులోని రాజకీయపార్టీ 'హిందూ మక్కల్ కచ్చి' ఏర్పాటు చేసిన సభలో కస్తూరి ద్రవిడ పార్టీలనుద్దేశించి మాట్లాడుతూ.. ద్రవిడ పార్టీలు బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం సరికాదంటూ.. తెలుగువారి పట్ల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. తమిళనాడులోని రాజుల అంతఃపురంలో పని చేసేందుకు వచ్చిన తెలుగువాళ్లను తమిళనాడు స్థానికులుగా భావిస్తూ, బ్రాహ్మణులను మాత్రం పరాయి వాళ్లుగా చూడటం ఏంటని కస్తూరి ప్రశ్నించింది. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమైన నేపథ్యంలో కస్తూరి వివరణ కూడా ఇస్తూ.. ద్రవిడ పార్టీలు తన వ్యాఖ్యలను వక్రీకరించాయని అన్నారు. తెలుగు ప్రజలను అవమానించడం తన ఉద్దేశం కాదని తెలిపారు. కేవలం బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం ఏంటని ప్రశ్నించానని, అంతేతప్ప తెలుగువారిని కించపర్చలేదని చెప్పుకొచ్చారు.



# ఆ సీక్వేల్‌కు నేను సూట్ కాదనిపించింది : నయనతార

నయనతార నటించిన 'ముక్తిఅమ్మన్' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే! దర్శకుడిగా ఆర్జే బాలాజీకు మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'ముక్తి అమ్మన్ 2' సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. సి.సుందర్ దర్శకుడు. అయితే ఈ సీక్వెల్‌కు ఆర్జే బాలాజీ దూరంగా ఉన్నారు. దీనిపై బాలాజీ స్పందించారు. సీక్వెల్‌పై తనకు ఏమాత్రం ఆసక్తి లేదని అన్నారు. "ముక్తి అమ్మన్' కథ నేనే రాశాను. నయనతారను కథానాయికగా తెరకెక్కించగా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సీక్వెల్ తెరకెక్కించడంపై నాకు పెద్దగా ఆసక్తి లేదు. కాకపోతే నయన్ దగ్గర ఒక ఐడియా ఉంది. దానికి నేను సెట్ కాననిపించింది. ఈ క్రమంలోనే ఆమె వేరే దర్శకుడితో వర్క్ చేస్తున్నారు. అంతేకానీ క్రియేటివ్ విషయంలో మా మధ్య ఎలాంటి విభేధాలు లేవు. నన్ను ఈ పరిశ్రమకు పరిచయం చేసింది సుందర్. ఇప్పుడు ఆయన నా సినిమా సీక్వెల్ కోసం వర్క్ చేస్తున్నారు. అందుకు ఆనందంగా ఉంది. ఏం జరిగినా అది అంతా నా మంచికే అనుకుంటున్నా. సూర్య చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం వచ్చింది. ఇది నా అదృష్టం" అని అన్నారు. నయన్-ధనుష్ వివాదంపై స్పందించమని ఓ రిపోర్టర్ కోరగా "ఆ వివాదాన్ని నెటిజన్లు వినోదంగా చూస్తున్నారు. నయనతార చేసిన వ్యాఖ్యలపై ధనుష్ ఏమీ స్పందించలేదు. అలాంటప్పుడు నేను ఎలా కామెంట్ చేస్తాను. అది పూర్తిగా వాళ్ల వ్యక్తిగత విషయం. కాబట్టి వాళ్లనే పరిష్కరించుకోనిద్దాం" అని బదులిచ్చారు. ఆర్జే బాలాజీ కోలీవుడ్‌లో తెరకెక్కిన ఎన్నో చిత్రాల్లో హాస్య నటుడిగా కనిపించారు. 'స్పైడర్'తో తెలుగువారికి చేరువయ్యారు. 'ముక్తి అమ్మన్'తో మెగా ఫోన్ పట్టారు. తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా హిట్ అందుకున్నారు.ఈ చిత్రం తెలుగులో 'అమ్మోరు తల్లి'గా విడుదలైంది. ఆ తర్వాత 'వీట్ల విశేషం' అంటూ సత్యరాజ్‌తో ఓ మూవీ తీసి విజయాన్ని అందుకున్నారు.

# రెహమాన్‌కు ఇచ్చిన మాట కోసం...



గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం అయ్యప్ప దీక్షలో ఉన్నారు. సోమవారం కడపలో జరగనున్న 80వ జాతీయ ముషాయిరా గజల్ ఈవెంట్‌కు అతిథిగా హాజరు కావాలంటూ ఆయనకు ఆహ్వానం అందింది. సంబంధిత నిర్వాహకులు రామ్‌చరణ్‌ను కలిసి ఆహ్వానించారు. గత ఏడాది ఇదే ఈవెంట్‌కు సంగీత దర్శకుడు ఎ.ఆర్ రెహమాన్ హాజరయ్యారు. ఆయన సూచనతో నిర్వాహకులు రామ్‌చరణ్‌ను అతిథిగా ఆహ్వానించారు. అయ్యప్ప దీక్షలో ఉన్నప్పటికీ రెహమాన్ సూచించడంతో చరణ్ సోమవారం రాత్రి 8 గంటలకు జరగబోయే ఈ వేడుకలో పాల్గొనబోతున్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్ శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ చిత్రంలో నటిస్తున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాల్లో ఉంది. సంక్రాంతి కానుకగా జనవరి 10న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ వినూత్నంగా ప్లాన్ చేశారు. ఇటీవల లక్నోలో ఓ ఈవెంట్ నిర్వహించారు. తదుపరి వరుసగా దేశంలోని ముఖ్య నగరాల్లో ఈవెంట్స్ చేయబోతున్నారు. కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సముద్రఖని, అంజలి, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.